మిస్ టీన్
యూనివర్స్‌గా
ఒడిశా బ్యూటీ
తృష్ణా రేను
వరించిన కిరీటం
› 7



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు
సంబంధించిన మెటీరియల్
నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 13.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 138 ‖ వెల (Price) రూ.6.50 | చిలుకు ద్వాదశి

బుధవారం, సూర్యోదయం: 6-20, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి పగలు 1-02 వరకు. నక్షత్రం: రేవతి రాత్రి 3-11 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-26 నుంచి సాయంత్రం 5-52 వరకు. రాహుకాలం: పగలు 12-00 నుంచి పగలు 1-25 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-37 నుంచి పగలు 12-22 వరకు. అమృతకాలం: రాత్రి 1-01 నుంచి రాత్రి 2-28 వరకు. క్షీరాబ్ధి ద్వాదశి.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# అల్లుడి కోసమే ఫార్మా గిల్లుడు

## ఫార్మా క్లస్టర్ల పేరుతో మేలు చేసే ప్రయత్నం

## అందుకే భూములు గుంజుకునే యత్నం: కేటీఆర్

కుటుంబ సభ్యులకు, బంధువులకు,అస్మదీయులకు ఎటువంటి ప్రయోజనాలు చేకూర్చేలా వ్యవహరించబోమని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి రాజ్యాంగం మీద ప్రమాణం చేసి దాన్ని ఉల్లంఘించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టాన్ని తుంగలో తొక్కారు. ఆ చట్టం కింద గతంలో సోనియాగాంధీ యూపీఏ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో జాతీయ సలహా మండలి చైర్మన్ పదవిని, ఇటీవల జార్ఖండ్‌సీఎం హేమంత్ సోరెన్ పదవులు కోల్పోయారు.

–కేటీఆర్



ఢిల్లీలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్. చిత్రంలో బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- ఫార్మాసిటీ కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి
- సిద్ధంగా ఉన్న సేకరించిన 12 వేల ఎకరాలు
- అయినా అటువైపు చూడని రేవంత్ సర్కారు
- ముఖ్యమంత్రి ధనదాహంపై రైతు తిరుగుబాటు
- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ డబ్బు
- రేవంత్, పొంగులేటి పదవులు పోవడం పక్కా
- బాజాప్తా ఢిల్లీకి వస్తం.. మీ భరతం పడతం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): ఫార్మా సిటీ కోసం కేసీఆర్ సర్కారు సేకరించిన 12 వేల ఎకరాలు సిద్ధంగా ఉన్నప్పటికీ వాటిని కాదని తన అల్లుడి కోసం ఫార్మాక్లస్టర్ల పేరుతో రైతుల భూములు గుంజుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లుడి ఫార్మా కంపెనీ కోసం ప్రజలపై లాఠీచార్జి చేసి రైతులను జైలుకు పంపుతున్నారని మండిపడ్డారు. ఇందుకు లగచర్ల ఘటనే ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అడ్డగోలు విధానాలు, ధనదాహంపై కొడంగల్ ప్రజలు తిరుగుబాటు చేశారని తెలిపారు. సీఎం తన సొంత నియోజకవర్గం కొడంగల్‌కే సెక్యూరిటీ లేకుండా పోలేని పరిస్థితి ఎదురైందని ఎద్దేవా చేశారు. మంగళవారం ఢిల్లీలో బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి, ఎంపీలు దీవకొండ దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, › 3వ పేజీలో

# అనతి కాలంలోనే అనేక కంపెనీలు

## అల్లుడి కంపెనీ కోసమేనా బలవంతపు భూసేకరణ?



Directors & Key Managerial Personnel of Maxbien Pharma

Current Directors & Key Managerial P

| DIN | Director Name |
|---|---|
| *****7891P | DIVYA MAYUR SINGAM |
| 02346159 | VASU BABU VAJJA |
| 07334644 | SATYANARAYANA REDDY GOLUGUR |
| 09040716 | DUMPA BHARATH REDDY |

- రేవంత్‌రెడ్డి బంధుగణానికి ఫార్మా కంపెనీలు
- వాటి కోసమే వ్యూహాత్మకంగా ఫార్మా క్లస్టర్లు
- సొంత నియోజకవర్గం కొడంగల్‌లోనే భారీగా భూముల సేకరణకు రేవంత్ విశ్వప్రయత్నాలు!
- భూములిచ్చేది లేదని రైతులు పోరాడుతున్నా బలవంతంగా గుంజుకునేందుకు కుట్రలు

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ) : 'మా ప్రాణాలు పోయినా ఫార్మా కంపెనీలకు భూమిలిచ్చేది లేదు.. భూములు కాపాడుకునేందుకు ఎంతకైనా తెగిస్తం.. పచ్చని పొలాల్లో చిచ్చుపెట్టి మా పల్లెలను పాడు చెయ్యొద్దు..మా బతుకుల్లో మన్నుపొయ్యొద్దు..' అని ఇక్కడి రైతులు, గిరిజనులు ఎంత మొత్తుకుంటున్నా రేవంత్‌రెడ్డి సర్కార్ ఎందుకు వాళ్ల వెంటపడుతున్నది? కొడంగల్ నియోజకవర్గ పరిధిలోనే ఫార్మా క్లస్టర్ ఏర్పాటుకు ఎందుకంత ఆరాటపడుతున్నది? రాష్ట్రంలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఔషధ తయారీ కోసం ప్రత్యేక ఫార్మా క్లస్టర్లు ఉన్నా ఇప్పుడు కొడంగల్‌లోనే మళ్లీ భూములెందుకు సేకరిస్తున్నది? స్థానికుల నుంచి.. అదీ సొంత నియోజకవర్గం నుంచి ఇంత వ్యతిరేకత వస్తున్నా వేలాది ఎకరాల భూముల సేకరణ ప్రయత్నం వెనుక కారణం ఏమై ఉంటుంది? ఇవీ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు వచ్చిన అంశాలు! చేపట్టాల్సిన అనేక ప్రజాప్రయోజన ప్రాజెక్టులను వదిలేసి కొండగల్ ఫార్మా క్లస్టర్‌పైనే రేవంత్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం, నిరసనలు, తిరుగుబాట్లు, ఎదురుదాడులను పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు, పోలీసులను మోహరించి పెద్దఎత్తున భూములు సేకరించే ప్రయత్నం చేస్తుండడం ఇటు ఫార్మా రంగ పెద్దలను కూడా ఆలోచనలో పడేసింది. 'ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుల కోసమే ఈ భూసేకరణ ప్రయత్నాలు' అని కాంగ్రెస్‌లోని › 3వ పేజీలో



అరెస్టు చేసిన వారికి పరిగి దవాఖానలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# కొడంగల్ రైతులకు సంకెళ్లు

## 16 మంది అన్నదాతలను అరెస్ట్ చేసిన పోలీసులు

- తలుపులు బద్దలుగొట్టి.. ఇల్లిల్లూ జల్లెడ పట్టి అరెస్ట్‌లు
- లగచర్ల దాడికి రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలి
- బీఆర్‌ఎస్ నేతలు మధుసూదనాచారి, ఆర్‌ఎస్ ప్రవీణ్
- రేవంత్ మీదనే కేసు పెట్టాలి: సత్యవతి రాథోడ్ › 2,3
- రైతులకు అండగా ఉంటాం: తెలంగాణ ఉద్యమ వేదిక



కోరుట్ల నుంచి జగిత్యాల వరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ చేపట్టిన పాదయాత్ర ప్రారంభానికి ముందు గుమ్మడికాయ కొడుతున్న రైతు.. పాదయాత్రకు సంఘీభావం తెలిపిన హరీశ్‌రావు

# వడ్ల లోడు వదిలి.. నోట్ల లోడులో బిజీ

- మహారాష్ట్రకు మూటలు సర్దుతున్న ముఖ్యమంత్రి
- రేవంత్‌రెడ్డి పాలనలో ధాన్యం దళారుల పాలు
- రైతుభరోసా, రుణమాఫీ..బోనస్.. అన్నీ బోగస్..
- రుణమాఫీ మోసానికి రాజన్న దగ్గర చెంపలేసుకో
- రైతులకు వడ్డీతో సహా 2 లక్షలు మాఫీ చెయ్యాలి
- 15 వేల రైతు భరోసా, అన్నివడ్లకు బోనస్ ఇవ్వాలి
- డాక్టర్ సంజయ్ పాదయాత్ర ట్రైలర్ మాత్రమే
- రేవంత్‌రెడ్డికి 70 ఎంఎం సినిమా చూపిస్తం › 11
- జగిత్యాల రైతు పాదయాత్రలో హరీశ్‌రావు

## 'నమస్తే'పై దర్యాప్తు ఆపండి

- కొనసాగిస్తే చట్టప్రక్రియ దుర్వినియోగం
- ఎఫ్‌ఐఆర్‌లోని అభియోగాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధం
- సీఎండీ, ఎడిటర్‌ను అరెస్టు చేయవద్దు › 13
- పోలీసులకు రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు

## వడ్లు కొన్నాకే సర్వే

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చిన అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు. ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేసే వరకు సర్వేను జరగకుండా అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమకొద్దని నినదించారు. › 13



# నాటి సర్వే.. పండుగ

రోల్‌మాడల్‌గా నిలిచిన కేసీఆర్ సమగ్ర సర్వే

# నేడు సర్వం దండగ

ఇంటింటి సర్వేలో కరువైన స్ఫూర్తి

- నాడు రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు పూర్తి
- విదేశాల నుంచి స్వచ్ఛందంగా వచ్చి వివరాలు నమోదు చేసుకున్న ప్రజలు
- 91% మంది ఆస్తుల వివరాల వెల్లడి
- నేడు అందుకు భిన్నంగా ఇంటింటి సర్వే
- వివరాల వెల్లడికి ప్రజల విముఖత
- పత్తాలేని మంత్రులు, ప్రభుత్వ పెద్దలు

హైదరాబాద్, నవంబర్12 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో 2014 నాటి స్ఫూర్తి ఎక్కడా కనిపించడం లేదు. అడుగడుగునా అనేక లోపాలు వెక్కిరిస్తున్నాయి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే (ఎస్‌కేఎస్)తో పోల్చితే ఆనాటి స్ఫూర్తి నేడు కనిపించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. నాడు సర్వేలో పాల్గొనేందుకు అమితాసక్తి చూపిన ప్రజలు.. నేడు వివరాల వెల్లడికి పూర్తి విముఖత చూపుతున్నారు. సర్వేలో పాల్గొంటున్న అధికార యంత్రాంగం సైతం తీవ్ర అసంతృప్తిని, అసహనాన్ని వ్యక్తం › 13వ పేజీలో

## అప్పు కొండంత.. అభివృద్ధి గోరంత!



- రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన 341 రోజుల్లో చేసిన అప్పు 77,118 కోట్లు › 12
- ఒక్క ఆర్బీఐ నుంచే 52,118 కోట్ల రుణం
- గణాంకాలు వెల్లడించిన రిజర్వుబ్యాంకు

## బోనస్ ముందే ఇస్తే మా విలువేం తెలుస్తది?

- సన్నాలు అమ్మిన నెలకు బోనస్ ఇస్తాం › 11
- ఎమ్మెల్యే కసిరెడ్డి వ్యాఖ్యలు








